# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 507 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.05 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4












నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# కార్తిక పురాణము -పదునాల్గవ అధ్యాయము

కార్తీక పూర్ణిమాదినమందు వృషోత్సర్గమును(ఆబోతు, అచ్చుపోయుట) చేయువానికి జన్మాంతరీయ పాపములు కూడా నశించును. కార్తీకవ్రతము మనుష్యలోకమందు దుర్లభము సులభముగా ముక్తినిచ్చునది. కార్తీక పూర్ణిమనాడు పితృప్రీతిగా వృషోత్సర్గమును జేయువానికి కోటిమారులు గయాశ్రాద్ధమును జేసిన ఫలముగలుగును. రాజా! స్వర్గమందున్న పితరులు మన వంశమందెవ్వడైనను కార్తీక పూర్ణిమనాడు నల్లని గిత్తను, గిత్తదూడను లేక ఆబోతును విడుచునా, అట్లయిన మనము తృప్తిబొందుదుమని కోరుచుందురు. ధనవంతుడుగాని, దరిద్రుడుగాని కార్తీకపూర్ణిమ రోజున వృషోత్సర్గమును జేయనివాడు యమలోకమందు అంథతమిస్రమను నరకమును బొందును. కార్తీకపూర్ణిమ రోజున వృషోత్సర్గమును జేయక గయాశ్రాద్ధ మాచరించినను, ప్రతి సంవత్సరము తద్దినము పెట్టినను, పుణ్యతీర్థములు సేవించినను, హాలయము పెట్టినను పితరులకు తృప్తిలేదు. వాటన్నిటికంటే కోడెదూడను అచ్చుపోయుట మిక్కిలి గొప్పది. గయాశ్రాద్ధము వృషోత్సర్గము సమానమని విద్వాంసులు వచించిరి. కాబట్టి కార్తీకపూర్ణిమనాడు వృషోత్సర్గము సుఖమునిచ్చును. అనేక మాటలతో పనియేమున్నది? కార్తీకమాసమందు అన్ని పుణ్యములకంటే అధికమైన ఫలదానము చేయువాడు దేవఋణ మనుష్యఋణ పితృ ఋణములనుండి విముక్తుడగును. ఈరోజు దక్షిణతో గూడ ధాత్రీఫలమును(ఉసిరి) దానమిచ్చువాడు సార్వభౌముడగును. అనగా భూమికి ప్రభువగును. కార్తీకపూర్ణిమనాడు దీపదానమాచరించువాడు విగతపాపుడై పరమపదము నొందును. దీపదానమాచరించువాని మనోవాక్కాయ కృతపాపములన్నియు నశించును. ఈరోజు ఈశ్వర లింగదానమాచరించువాడు ఈజన్మమందు అనేక భోగములననుభవించి ఉత్తర జన్మమందు సార్వభౌముడు అగును. ఈశ్వర లింగదానము వలన సమస్త పాపములు నశించును. పుణ్యము గలుగును. కార్తీకమాసమందు లింగానము చేయక మిగిలిన ధర్మములు చేసినందున పాపములు ఎంత మాత్రమును కరిగిపోవు. (ఈశ్వరలింగము – బాణము). కార్తీకవ్రతము అనంత ఫలప్రదము. సామాన్యముగ దొరకనిది. కనుక కార్తీకమాసమందు ఇతరుల అన్నమును భుజించుట, పితృశేషమును, తినగూడని వస్తువులను భక్షించు, శ్రాద్ధాన్నమును సేవించుట అనగా భోక్తగానుండుట, తిలదానము గ్రహించుట ఈఅయిదును విడువవలెను. కార్తీకమాసమందు సంఘాన్నమును, శూద్రాన్నమును, దేవార్చకులయన్నమును, అపరిశుద్ధాన్నమును, కర్మలను విడిచిపెట్టిన వాని అన్నమును విథవాన్నమును భుజించరాదు. కార్తీకమాసమున అమావాస్యయందును, పూర్ణిమయందును, పితృదినమందును, ఆదివారమందును, సూర్ చంద్ర గ్రహణములందును రాత్రి భోజనము చేయరాదు. కార్తీక ఏకాదశినాడు రాత్రింబగళ్ళును, వ్యతీపాత వైధృతి మొదలైన నిషిద్ధ దినములందును జ్రాత్రి భుజించరాదు. అప్పుడు చాయానక్తమును జేయువలెను గాని రాత్రి భోజనము చేయగూడదు. చాయానక్తమే రాత్రి భోజనఫలమిచ్చును. కనుక రాత్రి భోజనము కూడని దినములందు కార్తీకవ్రతము చేయువాడు చాయా నక్తమునే గ్రహించవలెను. చాయానక్తమనగా తన శరీరము కొలతము రెట్టింపునీడ వచ్చినప్పుడు భుజించుట. ఇది నిషిద్ధ దినములందు గృహస్థునకు ఎల్లప్పుడు యతి విధవలకు చాయనక్తము విహితము. సమస్త పుణ్యములను యిచ్చు కార్తీకమాసమందు నిషిద్ధ దినములందు భుజించువాని పాపములు అనంతములగును. ఆపాపవిస్తారము నేనెట్లు చెప్పగలను. చెప్పుటకు కూడా అశక్తుడను. కాబట్టి విచారించి కార్తీకవ్రతమును ఆచరించవలెను. కార్తీకమామందు 1. తలంటుకొనుట 2. పగలునిద్రయు, 3. కంచుపాత్రలో భోజనము, 4. మఠాన్న భోజనము, 5. గృహమందు స్నానము, 6. నిషిద్ధ దినములందు రాత్రి భోజనము, 7. వేదశాస్త్ర నింద యీ ఏడునూ జరుపగూడదు. తలంటుకొనుట–తైలాభ్యంగము.

ఈమాసమందు శరీర సామర్థ్యముండియు, గృహమందు ఉష్ణోదక స్నానమాచరించినయెడల ఆస్నానము కల్లుతో స్నానమగునని బ్రహ్మదేవుడు చెప్పెను. తులయందు రవియుండగా కార్తీకమాసమందు నదీస్నానము ఖ్యము. సర్వశ్రేష్ఠము. తులారాశిలో సూర్యుడు ప్రవేశించినది మొదలు నెల రోజులు నదీస్నానమే చేయవలెను. అట్లు నదియుండనిచో తటాకమందుగాని, కాలువలయందుగాని, బావులవద్దగాని స్నానము చేయవలెను. తటాక కూపములందు స్నాన సమయమున గంగా ప్రార్థన చేయవలెను. ఇది గంగయందును, గోదావరియందును, మహానదులయందును అవసరము. (లేక) గంగా గోదావరి మొదలైన నదులు సన్నిధిలో లేనప్పుడు తటాకస్నానము కర్తవ్యము. గంగకు నమస్కరించవలెను. కార్తీకమాసము ప్రాతస్నానమాచరించి వాడు నరకమందు యాతనలను అనుభవించి తరువాత చండాలుడై పుట్టును. గంగాది సమస్త నదులను స్మరించి స్నానము చేసి సూర్యమండల గతుడైన హరిని ధ్యానించి హరిచరిత్రను విని గృహమునకు వెళ్ళవలెను. పగలు చేద్యదగిన వ్యాపారములన్నియు చేసికొని సాయంకాలము తిరిగి స్నానము చేసి ఆచమించి పూజాస్థానమందు పీఠముంచి దానియందు శంకరుని ఉంచి పంచామృతములతోను, ఫలోదకములతోను, కుశోదకముతోను మహాస్నానము చేయించి షోడశ ఉపచారములతోను పూజించవలెను. తరువాత శంకరుని ఆవాహనము చేయవలెను. శంకరాయ ఆవాహనము సమర్పయామి తరువాత 2.వృషధ్వజాయ ధ్యానం సమర్పయామి, 3. గౌరీప్రియాయ పాద్యం సమర్పయామి, 4. లోకేశ్వరాయ అర్ఘ్యం సమర్పయామి, 5. రుద్రాయ ఆచమనీయం సమర్పయామి 6. గంగాధరాయ స్నానం సమర్పయామి. 7.ఆశాంబరాయ వస్త్రం సమర్పయామి



8. జగన్నాధాయ ఉపవీతం సమర్పయామి 9. కపాలధరిణే గంధం సమర్పయామి. 10. ఈశ్వరాయ అక్షతాన్ సమర్పయామి. 11. పూర్ణగుణాత్మనే పుష్పం సమర్పయామి. 12. తేజోరూపాయ దీపం సమర్పయామి 13. లోకరక్షాయ నైవేద్యం సమర్పయామి. 14. లోకసాక్షిణే తాంబూలం సమర్పయామి 15. భవాయ ప్రదక్షిణం సమర్పయామి. 16. కపాలినే నమస్కారం సమర్పయామి. ఈ ప్రకారముగా షోడశోపచారముల చేత శంకరుని పూజింపవలెను. పైనజెప్పిన నామములతో భక్తితో పూజించి మాసమంతయు సహస్రనామముల చేత నిత్యము పూజించి పూజావసానమందు

శ్లో!! పార్వతీకాంత దేవేశ పద్మజార్చ్యాంఘ్రి పంకజః!
అర్ఘ్యం గృహాణ దైత్యారేదత్తంచేదముమాపతే!!

అను మంత్రముతో అర్ఘ్యము నివ్వవలెను. ఇట్లు భక్తితో చేయువాడు ముక్తుడగును. సంశయము లేదు. రాజా! తనశక్తి కొలది దీపమాలలను సమర్పించి శక్తివంచన చేయక బ్రాహ్మణులకు దానమివ్వవలెను. ఈప్రకారము కార్తీకమాసమంతయు బ్రాహ్మణులతో గూడి నక్తవ్రతమును జేయువాడు వేయి సోమయాగమును, నూరు వాజపేయయాగములు, వేయి అశ్వమేధయాగములు చేసిన ఫలమును బొందును. కార్తీకమాసమునందీ ప్రకారముగా మాస నక్తవ్రతమాచరించు వాడు పాపములను సమూలముగా పరిహరించుకొనునని నారదాదులు చెప్పిరి. కార్తీకమందు మాస నక్తవ్రతము వలన పుణ్యమధికమగును. సమస్త పాపములు నశించును. ఇందుకు సందేహము లేదు. చతుర్దశియందు పితృప్రీతి కొరకు బ్రాహ్మణునకు భోజనమును బెట్టిన యెడల పితరులందరు తృప్తినొందుదురు. కార్తీకమాసమున శుక్ల చతుర్దశినాడు ఫలదానమాచరించువాని సంతతికి విచ్ఛేము గలుగదు. సందేహము లేదు. చతుర్దశినాడు ఉపవాసమాచరించి శంకరుని ఆరాధించి తిలదానమాచరించు వాడు కైలాసమునకు ప్రభువగును. సమస్తపాపములను బోగొట్టునదియు, సమస్త పుణ్యములను వృద్ధిపరచునదియు అయిన కార్తీకవ్రతమును జేయువాడు విగతపాపుడై మోక్షమొందును. పవిత్రకరమైన యీ అధ్యాయమును భక్తితో వినువారు సమస్త పాతకములకు ప్రాయశ్చిత్తమును జేసుకొన్న వారగుదురు.

ఇతి శ్రీ స్కాందపురాణే కార్తీకమహాత్మ్యే చతుర్దశాధ్యాయస్సమాప్తః












# ప్రజలందరికి కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు డాక్టర్ ప్రకాష్ జాదవ్ నివాస్ న్యూస్ ఛానల్ చైర్మన్..

**నివాస్ న్యూస్ ఖమ్మం జిల్లా:-**

కార్తీక పూర్ణిమ పండుగను హిందూ మతంలో అత్యంత పవిత్రంగా భావిస్తారు దీనిని కార్తీక మాసం చివరి రోజున జరుపుకుంటారు కార్తీక పూర్ణిమ పండుగ మతపరమైన దృక్కోణం నుండి మాత్రమే కాకుండా సాంస్కృతిక మరియు సామాజిక దృక్కోణం నుండి కూడా ముఖ్యమైనది ఈ రోజున దీపాలు వెలిగించడం గంగానదిలో స్నానం చేయడం ఉపవాసం పూజ మరియు దానధర్మాలు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉ న్నాయి కార్తీక పూర్ణిమను హిందూ గ్రంథాలలో అత్యంత పవిత్రమైన తేదీలలో ఒకటిగా పరిగణిస్తారు ఈ రోజు యొక్క ప్రాముఖ్యతను వివిధ మత గ్రంథాలలో వివరంగా వివరించారు విష్ణువు మత్స్య అవతారం మత్స్య అవతారం కార్తీక పూర్ణిమ నాడు జన్మించింది, ఇది విశ్వం యొక్క విధ్వంసం మరియు పునఃసృష్టి కథతో ముడిపడి ఉన్న రోజు ఈ రోజున చేసే పుణ్యకార్యాలు ఇతర రోజుల కంటే ఎక్కువ ఫలితాన్ని ఇస్తాయని నమ్ముతారు గంగా నదిలో స్నానం చేయడం మరియు దీపాలు వెలిగించడం ముఖ్యంగా పుణ్యప్రదంగా పరిగణించబడుతుంది ఈ రోజు శివుని భక్తులకు కూడా ప్రత్యేకమైనది దీనిని త్రిపురారి పూర్ణిమ అని కూడా పిలుస్తారు ఈ రోజున శివుడు ప్రపంచానికి పెద్ద ముప్పుగా ఉన్న త్రిపురాసురుడిని సంహరించాడు కాబట్టి ఈ రోజును చెడుపై మంచి విజయంగా కూడా జరుపుకుంటారు కార్తీక పూర్ణిమ నాడు గంగ యమునా మరియు ఇతర పవిత్ర నదులలో స్నానం చేయడం అత్యంత పుణ్యప్రదంగా పరిగణించబడుతుంది ఈ రోజున గంగానదిలో స్నానం చేయడం వల్ల అన్ని పాపాలు తొలగిపోయి మోక్షానికి దారితీస్తుందని చెబుతారు అందువల్ల భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు ఈ రోజున గంగా నది ఒడ్డున గుమిగూడి స్నానం చేసిన తర్వాత ప్రార్థనలు చేస్తారు ఈ రోజున దానధర్మాలు కూడా చాలా ముఖ్యమైనవిగా భావిస్తారు బ్రాహ్మణులకు పేదలకు పేదలకు ధాన్యాలు బట్టలు, డబ్బు మరియు ఇతర ముఖ్యమైన వస్తువులను దానం చేయడం పాపాలను నాశనం చేస్తుంది మరియు పుణ్యాన్ని తెస్తుంది ఈ రోజున ఒక ప్రధాన కార్యకలాపమైన దీపదానం చీకటిని తొలగించి జీవితంలో వెలుగును వ్యాపింపజేస్తుంది ఈ ఆచారం సమయంలో ప్రజలు తమ ఇళ్ల దగ్గర దేవాలయాలలో మరియు నదుల ఒడ్డున దీపాలను వెలిగిస్తారు హిందూ మత గ్రంథాలు విరాళాలను వివరిస్తాయి ఏదైనా పండుగ లేదా శుభ సందర్భంలో అర్హులైన వ్యక్తులకు నిస్వార్థంగా మరియు భక్తితో దానం చేయండి గరుడ పురాణం విష్ణువు దానాల ప్రాముఖ్యతను వివరిస్తుంది దానాల



ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ పౌరాణిక గ్రంథాలు ఇలా చెబుతున్నాయి మర్రి చెట్టు కొద్దిగా నీటితో పెరుగుతుంది దానాల సహాయంతో సద్గుణ వృక్షం పెరుగుతుంది నేలపై నాటిన చిన్న మర్రి చెట్టు విత్తనం నీటితో పెరిగినట్లే అదేవిధంగా ధర్మ వృక్షం కూడా దానధర్మాలతో పెరుగుతుంది

# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని
జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు
నియోజక వర్గాల వారీగా ఆర్ సి
ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# అధ్వానంగా జక్లేర్ చెరువు కట్ట రహదారి.రోడ్డు మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం ఎందుకు?

## సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు.మండల పరిధిలోని జక్లేర్ చెరువు కట్టపై రహదారి అద్వానంగా మారిందని రోడ్ల మరమ్మతు చేపట్టడంలో నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారని అధికారులను, ప్రజాప్రతినిధులను సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు.ఈ రహదారి వెంబడి అనునిత్యం అనేక రకాలైన వాహనాలు వెలుతుంటాయని అటు అంతరాష్ట్ర రహదారి నుంచి హైదరాబాద్,మక్తల్,రాయచూర్ తో పాటు ఆత్మకూర్,గద్వాల్, వనపర్తి,పెబ్బేర్ ఇటు ఉట్కూర్,ధన్వాడ,పెద్ద జట్రంతో పాటు నారాయణపేట,గుర్మిట్కల్, యాద్గిర్,మద్దూర్,కోస్గి,కొడంగల్ తదితర ప్రాంతాలకు వివిధ రకాల వ్యాపారస్తులు, విద్యార్థులు,ఉద్యోగస్తులు వెళ్తుంటారని తెలిపారు.చెరువు కట్ట పై రహదారి అడుగుకో గుంత ప్రయాణానికి చింత అన్న తీరులో ఉన్నదని, ఆంజనేయస్వామి దేవాలయ%శీ% ప్రాంతంలో గుంతలు పడి అద్వానంగా మారి ప్రమాదభరితంగా ఉందని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర గుంతలు పడిన రహదారిని తప్పించబోయి టిప్పర మరియు బస్సు ఢీకొని 19 మంది మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చెరువు కట్టపై కూడా గతంలో వాహనాలు బోల్తాపడిన ఘటనలు ఉన్నాయని ప్రాణనష్టం జరిగితే కానీ అధికారులు స్పందించరా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రిగారు ఇటీవల నియోజకవర్గంలోని నర్వ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు కాచువార్,ఎడవెల్లి గ్రామాల రహదారుల మరమ్మతుల కోసం నిధులు విడుదల చేశారని,మరి జక్లేర్ చెరువు కట్టపై గల రహదారి మీదుగా ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు ఏం పాపం చేశారని పేర్కొన్నారు.తక్షణమే అధికారులు,స్థానిక మంత్రి చొరవ చూపి రహదారికి మరమ్మతులు చేపట్టాలని కోరారు.లేదంటే రహదారి మరమ్మతుకై పులిమామిడి,బిజ్వార్,జక్లేర్ తోపాటు ఆయా గ్రామాల ప్రజలను సంఘటితం చేసి దశలవారీగా ఉద్యమాలు చేయవలసి వస్తుందని మహేష్ గౌడ్ హెచ్చరించారు.

# సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన పి ఈ టి.బి.గోపాలం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు పంకజ్ సింగ్, మహేందర్ పాల్ సింగ్ కోసం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 2 తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో జరిగిన 10 వ రాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో 28 జిల్లాల నుండి 450 మంది బాలబాలికలు పాల్గొనగా అందులో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి 72 మంది బాలబాలికలు ప్రధాన కార్యదర్శి బి.గోపాలము ఆధ్వర్యంలో ఆర్డినరీ సైకిళ్లతో పాల్గొని, ప్రతిభనుకనపరిచి ప్రశంసా పత్రాలు మెడల్స్ పొందినట్లు బి.గోపాలం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ఎక్కువ మంది సైకిలింగ్ రైడర్స్ ను ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి పాల్గొనే విధంగా ప్రోత్సహించిన ప్రధాన కార్యదర్శి బి.గోపాలమును రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి , బి .విజయకాంతరావు ఘనంగా సన్మానించి, అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ రాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ సైకలింగ్ పోటీలలో 6 లక్షలు, 8 లక్షలు ,10 లక్షలు విలువగలమా రేసింగ్ సైకిల్ తో పాల్గొన్న బాల బాలికలు మాత్రమే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. మన వారు కేవలము మామూలు సైకిళ్లతో పోటీపడ్డారు ,అయినప్పటికీ ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్స్, మెడల్స్ పొందినారు.రాష్ట్ర సైకిల్ పోటీలలో ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్స్, మెడల్స్ పొందిన బాలబాలికలు వివరాలు:-14 సంవత్సరాలలోపు బాల బాలికలు:-ప్రణీత, కే. శిల్ప, కే. నాగేశ్వరి, చింటూ, అంబిక, గోపీచంద్ ,శ్రీనివాస్, టి. అజయ్, 16 సంవత్సరాల లోపు బాల బాలికలు::- సి. జ్యోతి, సి. నందిని, వై. మౌనిక కే. త్రివేణి, ఎస్. ఇందు, జస్వంత్, శివకుమార్. 18 సంవత్సరాలలోపు బాల బాలికలు:-కే. వైశాలి, ఆర్. కళ్యాణి, ఎం .ప్రవీణ, సి. రాధమ్మ, టీ. కీర్తన,18 సంవత్సరాలు పైబడిన మహిళలు పురుషులు:-టి. అనూష, కే .గాయత్రి, జె. స్పందన. జై. వెన్నెల. జి. త్రివేణి స్వప్న ,ఎస్. రమేష్, కే. పరశు రాములు, జే .పురుషోత్తం,ఈ కార్యక్రమంలో సైకిలింగ్ ఇండియా కోచ్లు డాక్టర్ మాక్స్వెల్, డాక్టర్ పాషా, దత్తాత్రేయ, విజయభాస్కర్ రెడ్డి, రమేష్, పాండు, పిడీలు, పీఈటీలు ఏ. రేణుక, ఎస్ .రమేష్ కుమార్, స్వప్న, త్రివేణి , దివ్యభారతి,వెన్నెల, అనూష, గాయత్రి, రాధమ్మ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా త్రీవీలర్ మోటారు సైకిళ్లు




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 4

ఈ నెల 25 వరకు దరఖాస్తుల ఆహ్వానం రాష్ట్రంలోని అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా 1750 రెట్రోఫిట్ త్రీ వీలర్ మోటారు సైకిళ్లను అందజేస్తామని మంత్రి డోలా శ్రీబాలవీరాంజ నేయస్వామి ను తెలిపారు. ఈ నెల 25 లోపు www.apdas-cac.ap.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.'డ్రైవింగ్ లైసెన్స్ ఉండి, రెగ్యులర్ డిగ్రీ, ఆపై ఉన్నతవిద్య చదువుతున్న విద్యా ర్థులు, పదో తరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధితో జీవించేవారు, 18 నుంచి 45 ఏళ్ల లోపు ఉండి 70 శాతం అంగవైకల్యం ఉన్న వారు దరఖాస్తు చేసు కొనేందుకు అర్హులు" అని మంత్రి వీరాంజనేయ స్వామి వెల్లడించారు.

# పోలీసులకు రివార్డ్ అందించిన: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్.




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాల సరఫరా పై గట్టి పర్యవేక్షణలో భాగంగా ఇటీవల గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకొని నిందితులను జైలుకు పంపిన మక్తల్ సర్కిల్, టాస్క్ ఫోర్స్ పోలీసు అధికారులు సిబ్బందిని మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ లు, పురుషోత్తం. నవీద్, హెచ్ సి. గోప్యనాయక్, పిసి. లు రాఘవేందర్, రామస్వామి, అశోక్ కుమార్, శ్రీకాంత్,భాను, లను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ అభినందించి రివార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.మత్తు పదార్థాలు జిల్లాలో పూర్తిగా అరికట్టడం మా ప్రధాన లక్ష్యం అని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవడంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. పోలీసులు కష్టపడి బాగా పని చేస్తే రివార్డులు అవే వస్తాయి అని ఆలాగే నిబద్ధతతో పనిచేయాలని, ప్రతి పోలీసు సభ్యుడు ప్రజల రక్షణకు కట్టుబడి ఉండి మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్ లు ఉన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయండి : కలెక్టర్‌కు విజ్ఞప్తి

## వినతి పత్రం అందజేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు,కార్యదర్శి కరుణకుమారి



నివాస్ న్యూస్, పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు జిల్లాలోని ఇతర గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, కార్యదర్శి కరుణకుమారి మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌ను కలిశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి అనేక మౌలిక సదుపాయాల అవసరం ఉందని,అలాగే మండల స్థాయి గ్రంథాలయాల అభివృద్ధి కోసం స్థల సేకరణ చేపట్టాలని కోరారు. గ్రంథాలయాల అభివృద్ధి ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, పాఠకులు పెద్ద ఎత్తున లాభపడతారని తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి గ్రంథాలయాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇన్‌చార్జ్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమల్లోకి వచ్చిన ఏపీ షాప్స్, ఎస్టాబ్లిష్మెంట్ సవరణ చట్టం

## రాత్రి సమయాల్లో పనిచేసేందుకు మహిళలకు అనుమతి.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

నవంబర్ 4 ఏపీ షాప్స్, ఎస్టాబ్లిష్మెంట్ సవరణ చట్టం అమలుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. ఈ చట్టం సోమవారం నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. వారానికి 48 గంటల పని విధానాన్ని కొనసాగిస్తూనే కార్మికుల రోజువారీ పని గంటలను 8 నుంచి 10కి పెంచారు. ప్రస్తుతం వారానికి 14గంటలు ఓవర్ టైం ఉండగా.. దీన్ని మూడు నెలలకు 144 గంటలుగా నిర్ణయించారు. రాత్రి సమయాల్లో పని చేసేందుకు మహిళలకు అనుమతించారు. మహిళా సిబ్బంది సమ్మతితో రాత్రి 8గంటల నుంచి ఉదయం 6గంటల వరకు పనికి అనుమతించేలా చట్ట సవరణ చేశారు. రాత్రి విధుల్లో వారికి అన్నిరకాల సదుపాయాలు కల్పించాలి. 20 మంది లోపు సిబ్బంది ఉన్న సంస్థలకు కొన్ని రిజిస్టర్ల నిర్వహణ నుంచి మినహాయింపునిచ్చారు. సిబ్బంది రిజిస్ట్రేషన్, రెన్యూవల్, సెలవులు, తొలగింపు లాంటి రిజిస్టర్లను మాత్రం తప్పనిసరిగా నిర్వహించాల్సి ఉంటుంది.

# వికారాబాద్ జిల్లాలో మరో బస్ ప్రమాదం!

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 04



తెలుగు రాష్ట్రాల్లో వరుస బస్సు ప్రమాదాలు ప్రయాణికులను ఆందోళ నకు గురిచేస్తున్నాయి. సోమవారం ఉదయం చేవెళ్ల సమీపంలోని జరిగిన బస్సు ప్రమాదంలో సుమారు 19 మంది ప్రయాణికులు మరణించిన ఘటన మరువక ముందే వికారాబాద్ జిల్లాలో మంగళవారం ఉదయం మరో బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. వికారాబాద్ జిల్లాలోని కరణ్ కోట్ మండల సమీపంలో కర్ణాటకకు చెందిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా.. ప్రయాణికులు మాత్రం ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసు లు సమాచారం అందించా రు. హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన డ్రైవర్‌ను సమీపంలోని హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం రోడ్డుకు అడ్డంగా ఉన్న బస్సు, లారీని క్రేన్ సహాయంతో రొడ్డు పక్కకు తీసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.అయితే ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు ప్రాథమికంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గురైన బస్సు, లారీ రెండు కర్ణాటక రాష్ట్రానికి చెందనవేనని పోలీసులు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







## (ప్రోగ్రామ్ ఫర్ రూరల్ అడ్వాన్స్‌మెంట్ గ్రోత్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ త్రూ ఇన్నోవేషన్ సెంటర్) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని 50 మంది ఔత్సాహిక మహిళలకు ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమం....










**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 4**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు బిట్స్ పిలాని సంయుక్తంగా ప్రగతి (ప్రోగ్రామ్ ఫర్ రూరల్ అడ్వాన్స్‌మెంట్ గ్రోత్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ త్రూ ఇన్నోవేషన్ సెంటర్) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని 50 మంది ఔత్సాహిక మహిళలకు ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా మరియు బిట్స్ పిలాని డీన్ యోగీశ్వరి జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. మహిళల కోసం ఏర్పాటు చేయబడిన ఈ శిక్షణ కార్యక్రమంలో, ప్రస్తుత సమాజంలో మహిళలు వ్యాపార అభివృద్ధిలో ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిని అధిగమించే మార్గాలు, బ్యాంకుల ద్వారా రుణాలు పొందే విధానం, మరియు పొందిన రుణాలను సద్వినియోగం చేసుకుంటూ విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన మెలకువలు వివరించబడ్డాయి. బిట్స్ పిలాని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ ఫైనాన్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా మాట్లాడుతూ, జిల్లాలోని మహిళలందరూ మంచి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారు నిర్వహించే వ్యాపారానికి ఒక ప్రత్యేక బ్రాండింగ్ ఉండాలని, మరియు ఆ ఉత్పత్తులు మంచి నాణ్యతతో ఉండాలని ఉద్ఘాటించారు. వ్యాపార అభివృద్ధి ద్వారా సమాజానికి కూడా మేలు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను జిల్లాలోని ఇతర మహిళలతో పంచుకొని వారికి కూడా మెలకువలు తెలియజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ సాంబశివరావు, బిట్స్ డీన్ శ్రీమతి యోగేశ్వరి, డైరెక్టర్ సౌమ్య ముఖర్జీ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఋషి కుమార్, ప్రొఫెసర్ సెంటర్ హెడ్ స్వాతి అలోక్, రిసోర్స్ పర్సన్ శ్రీ మహేష్ విశ్వనాథ్ (జనరల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్), ఎస్.బి.ఐ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, డాక్టర్ వసుమతి (అసిస్టెంట్ ప్రొఫెసర్), ఎస్.బి.ఐ సుబ్రహ్మణ్యం, మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ పూర్వ ఆర్.బి.ఐ ఆంధ్ర బ్యాంక్ నుండి నిపుణులు శిక్షణ అందించారు.

## వేములవాడ శ్రీ రాజా రాజేశ్వర దేవస్థానంలో రాజన్నను కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకున్న లంబాడి లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్





వేములవాడ నవంబర్ 4 నివాస్ న్యూస్ ప్రతినిధి:- వేములవాడ శ్రీ రాజా రాజేశ్వర స్వామి దేవాలయంలో కొండగట్టు అంజన్న స్వామి నీ ప్రత్యేక పూజా కార్యక్రమం లో లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ వేములవాడ శ్రీ రాజా రాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమం సోమవారం రోజు గణాచారి సాంబశివు అయ్యగారు చే పూజ చేయించుకోవడం భక్తిశ్రద్ధలతో జరిగింది మరియు బద్ది పోచమ్మ మంగళవారం రోజు కొండగట్టు అంజన్న స్వామి నీ దర్శించుకున్న లంబడా లైవ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, పోరిక సరోజన బలరాం నాయక్, జరుపుల రాధిక బాలు నాయక్, లావుడియా సుజాత ఉదయ్ సింగ్, కుటుంబ సభ్యులు వేములవాడ శ్రీ రాజా రాజేశ్వర దేవస్థానంలో పోచమ్మ గుడిలో దేవుని కొండగట్టు అంజన్న స్వామి నీ

విజయవంతంగా పూజా కార్యక్రమం జరిగింది మాకు సహకరించిన దేవస్థానం చైర్మన్ కి సీఈఓ కు దేవస్థానం భద్రత సిబ్బందులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్....

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా మధుర నగర్లో నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్.ప్రచారంలో భాగంగా ప్రజల దగ్గరికి వెళ్లి అప్యాయంగా వారిని పలుకరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో ఓటు వేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి 11 తేదీన జరిగే పోలింగ్లో బ్యాలెట్ లో సీరియల్ 2 వద్ద ఉన్న హస్తం గుర్తుకి ఓటు వేయాలని కోరారు

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ

ఓటమి భయంతో బి.ఆర్.ఎస్ పార్టీ ఫేక్ సర్వేలను ప్రచారం చేస్తుంది

సోషల్ మీడియాను హస్తంగా చేసుకొని అబద్ధపు ప్రచారాలు ఎన్ని చేసినా జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మరు కల్లబొల్లి మాటలకు ఇంకెన్నాళ్ళు చెప్తారు కేటీఆర్ అంటూ విమర్శించారు జూబ్లీహిల్స్ లో 80% ప్రజలు రోజు కష్టపడితే తప్ప జీవనం కొనసాగించలేని పరిస్థితి ఉంది 3 పర్యాయాలు బి.ఆర్.ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ప్రజలు అవకాశం ఇచ్చిన ఇక్కడ అభివృద్ధి శూన్యం ప్రజలు చాలా స్పష్టంగా ఉన్నారు జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే అని విశ్వసిస్తున్నారు రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది గతంలో బి.ఆర్.ఎస్ పార్టీ వరి వేస్తే ఉరి అన్నారు.... కాంగ్రెస్ వరి వేస్తే సిరి అన్నాము రైతు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తుంది గిట్టుబాటు ధర ఇవ్వడమే కాకుండా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది రేషన్ కార్డుల ద్వారా పేదప్రజలకు సన్నబియ్యం అందిస్తుంది సన్నబియ్యం ఇచ్చిన క్రెడిట్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది మేము ఇస్తున్నాం అని చెప్పేవాళ్ళు దేశంలోని మిగితా రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం అమలు చేయడం లేదు?? ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు 11వ తారీఖున జరిగే పోలింగ్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వర రావు,సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ దొండపాటి వేంకటేశ్వర్ రావు,కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, వెంగళరావునగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నాగార్జున్ రెడ్డి, వెంగళరావునగర్ కాంగ్రెన్ పార్టీ నాయుకులు రాజేంద్రప్రసాద్,చిలకల వెంకటేశ్వరరావు,సోమ వినయ్,రేఖ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ప్యాసింజర్ రైలు సేవ పునఃప్రారంబించాలి: ప్రయాణికుల వినతి



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భద్రాచలం రోడ్ నుండి కాజీపేట వరకు నడిచే మణుగూరు ప్యాసింజర్ రైలు సేవను తిరిగి ప్రారంభించవలసిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి కు స్థానిక ప్రజలు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, విద్యార్థులు, వైద్య అవసరాల కోసం వరంగల్ మరియు పరిసర ప్రాంతాలకు ప్రయాణించే వందలాది మంది ప్రయాణికులు ఈ రైలు సేవ నిలిపివేతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. భద్రాచలం రోడ్ నుండి ఉదయం 8 గంటలకు బయలుదేరి, కాజీపేటకు మధ్యాహ్నం 3.30 గంటలకు చేరుకునే విధంగా రైలు సేవ పునఃప్రారంభమైతే, రోజువారీ ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజల సౌకర్యార్థం ఈ ప్యాసింజర్ రైలు సేవను తక్షణమే పునఃప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ సభ్యుని కోరారు.

## గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల భవనాలను పరిశీలించిన ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్







**నివాస్ న్యూస్ ఇల్లందు ఇల్లందు నవంబర్ 4 :**

గురుకులం కార్యదర్శి మరియు ఐటిడిఎ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్ ఆదేశాల మేరకు సూదిమళ్ళ గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాలను గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ సందర్శించారు. పాఠశాల మౌలిక సదుపాయాల ప్రతిపథకాలను సిద్ధం చేయాలని సహాయక ఇంజనీర్లు,ఉప ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు ముప్పై సంవత్సరాల క్రితం నిర్మించిన పాత పరిపాలనా భవనం, వసతి గృహం,వంటశాల మరియు భోజనశాలను పరిశీలించారు. ప్రస్తుతం అవసరమైన తాత్కాలిక మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, కొత్త భవనాల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భనలో డి ఈ రాజు, ఏ ఇ లు శ్రీకాంత్,మహేందర్‌తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ కె.మాధవి మరియు బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ దందాలో డాక్టర్.. ఇంట్లోనే దుకాణం పెట్టిన హైదరాబాద్ వైద్యుడు

### సోదాల్లో రూ.3 లక్షల విలువైన డ్రగ్స్ పట్టివేత
### ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పిస్తున్న ముఠా
### డాక్టర్ నివాసం అడ్డాగా మార్చుకుని అమ్మకాలు



హైదరాబాద్ లోని ముషీరాబాద్ లో ఓ డాక్టర్ డ్రగ్స్ దందా బయటపడింది. ఆయన నివాసంలో లక్షల విలువ చేసే డ్రగ్స్ దొరికాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ డాక్టర్ నివాసాన్ని ఓ ముఠా ఉపయోగించుకుంటోందని, డ్రగ్స్ దాచేందుకు, అమ్మకాలకు ఆయన నివాసాన్ని కేంద్రంగా వాడుకుంటోందని చెప్పారు. వివరాల్లోకి వెళితే.. ముషీరాబాద్ లోని ఓ ఇంట్లో డ్రగ్స్ వ్యాపారం జరుగుతోందనే సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. జాన్ పాల్ అనే వైద్యుడు అందులో అద్దెకు ఉంటున్నాడని గుర్తించారు. సోదాల్లో రూ.3 లక్షల విలువ చేసే ఓజీకుష్, ఎండీఎంఏ, కొకైన్, హాష్‌ఆయిల్ ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీంతో జాన్‌పాల్ ను అదుపులోకి తీసుకుని విచారించగా.. ప్రమోద్, సందీప్, శరత్ ఓ ముఠాగా ఏర్పడి డ్రగ్స్ దందా చేస్తున్నారని బయటపడిందని తెలిపారు. ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి గుట్టుగా అమ్ముతున్నారని, ఇందుకు జాన్ పాల్ సహకరిస్తున్నాడని పేర్కొన్నారు. డ్రగ్స్ ను అమ్మినందుకు జాన్ పాల్ కు కొంత ఉచితంగా ఇస్తున్నారని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

## మొగిలిచర్ల. సాయి వివేక్ కు నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





ది:- 4/11/2025 మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ వెంకట సుధా నగర్ 29 వ వార్డ్ కి చెందిన మొగిలిచర్ల.సాయి వివేక్ (16), అనారోగ్య సమస్యల కారణంగా ఈ రోజు తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం వెంకట సుధా నగర్ నందు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న,సుంకర. రమేష్, కళ్లెం.శేష్ రెడ్డి,భద్ర చారి తదితరులు పాల్గొన్నారు

## పల్నాడు చిన్నారి.. అమెరికాకు దత్తత

పల్నాడు జిల్లా : అమెరికాలోని ఇల్లినాయిస్ నగరానికి చెందిన ఒక కుటుంబం పల్నాడు జిల్లాకు చెందిన పాపను దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారితో జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల మాట్లాడిన తర్వాత తొలి దత్తత స్వీకారానికి ప్రభుత్వం అంగీకరించింది. కొన్ని నెలల క్రితం నాగార్జున సాగర్ వద్ద వదిలి వెళ్లిన నెలల చిన్నారి మహిళా అభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ అనుబంధ విభాగమైన ప్రత్యేక దత్తత విభాగం సంరక్షణలో ఉన్న ఏడాది వస్తున్న అమర ప్రగతిని అమెరికాలోని ఇల్లినాయిస్ నగరానికి చెందిన బ్రాడెన్ రీజ్‌వెబ్ అనే వ్యక్తి దత్తత తీసుకునేందుకు ముందుకొచ్చారు. తొలుత బ్రాడెన్ రీజ్ వెబ్ కేరింగ్ పోర్టల్ ద్వారా దత్తత స్వీకారానికి దరఖాస్తు చేసుకోగా దీన్ని సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ పరిశీలించి అనుమతిచ్చింది.

# బైక్ నడుపుతున్న మైనర్ బాలుడికి క్లాస్ ఇచ్చిన రెవెన్యూ డివిజనల్ అధికారి - ఈ పబ్లిక్ ఫోకస్ మట్టి మాఫియా-రేషన్ మాఫియా పై కూడా - పెడితే బాగుంటుందమ్మా

**తిరువూరు నియోజవర్గ ప్రజాపక్ష నేత మెహర్ బాబా!**
**గత నెల 17.వ తేదీ అర్ధరాత్రి మట్టి మాఫియా అక్రమ మట్టి తోలకాలపై ఎందుకు స్పందించలేదమ్మా!**
**ఒక నియోజకవర్గ మెజిస్ట్రేట్గా ఎనీ టైం ఫోను ఎత్తే బాధ్యత మీ పై ఉండగా మీరు ఎందుకు ఫోన్ స్పందించలేదమ్మా!**
**ఈప్పటి పోకాసే-ఆరోజు ఫోను స్పందించి ఫోకస్ పెడితే ఒక మాఫియాను అంతమొందించే వారే!**






**నివాస్ న్యూస్:నవంబర్.5 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా**

గంపలగూడెం తోటమూల గ్రామములో ఒక బైకుపై ఒక విద్యార్థి వెళుతున్న సందర్భంగా వెంటనే తన కారు ఆపి బాలుడు వివరాలు సేకరించి ఆ బాలుడుకు, ఆ బాలుని తండ్రికి క్లాస్ పీకిన రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇదే ఫోకస్ నియోజకవర్గం లో జరుగుతున్న మట్టి మాఫియా పై రేషన్ మాఫియా పై ఇసుక మాఫియా పై కూడా పెడితే బాగుంటుందని నియోజకవర్గ ప్రతిపక్ష నేత మెహర్ బాబా తెలిపారు. ఈ రెవెన్యూ డివిజనల్ అధికారి వారు నియోజకవర్గంలోకి వచ్చిన దగ్గర నుండి ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయి గత సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ అధికారి వారి కార్యాలయానికి కూత వేటు దూరములో లక్షలలో కోడి.జూద పందాలు ఆడినప్పుడు ఒక బాధ్యత గల జర్నలిస్టుగా.ఒక ప్రజాపక్షనేతగా.ఫోన్ చేస్తే స్పందించని ఈ రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ఈరోజు రోడ్డుపై వెళ్తున్న ఒక విద్యార్థిని ఎందుకు వెళుతున్నాడు సందర్భం తెలియకుండానే ఆపి మందలించడం చాలా విడ్డూరంగా ఉందని ప్రజాపక్ష నేత మెహర్ బాబా తెలిపారు . అదేవిధంగా గత నెలలో 17.వ తేదీ అర్ధరాత్రి తిరువూరు పట్టణంలో మట్టి మాఫియా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి పర్మిషన్ లేకుండా ఎక్కడ నుంచో టిప్పర్లతో మట్టి తోలుతూ ఉంటే ఒక పౌరునిగా.ఒక సామాజిక కార్యకర్తగా.ప్రజాపక్ష నేతగా.ఒక బాధ్యత గల జర్నలిస్టుగా ఇన్ఫర్మేషన్ చేయుటకు రెవెన్యూ అధికారుల దగ్గర నుండి పోలీసు అధికారులకు ఫోన్ చేస్తే ఫోనులు స్పందించని అధికారులు చివరికి ఇదే రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి ఫోన్ చేస్తే కూడా స్పందించని ఈ అధికారి వారు ఈరోజు పబ్లిక్ ఫోకస్ కోసమే ఆ విద్యార్థిని ఆపి క్లాస్ పీకారని మెహర్ బాబా ఆరోపించారు. అదే ఫోకాస్ మట్టి మాఫియా పై.రేషన్ మాఫియా పై.వీరు పట్టుకుపోయిన మాలాంటి జర్నలిస్టులు ఇన్ఫర్మేషన్ ఇచ్చినప్పుడు వచ్చి ఎందుకు పట్టుకోవడం లేదు అటువంటి వారిని అడ్డుకుంటే నియోజకవర్గంలో అవినీతి అక్రమాలు కాస్తయినా తగ్గేవి అని ప్రజాపక్ష నేత మెహర్ బాబా ఆవేదన వ్యక్తం చేశారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుని పాత్ర అత్యంత కీలకం : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




నివాస్ న్యూస్ సుజాతనగర్ నవంబర్ 4 :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా స్వచ్ఛత కార్యక్రమం 5.0 లో భాగంగా ఈరోజు పాఠశాలలో చేపట్టిన పనుల గురించి ఉపాధ్యాయులను ప్రశ్నించారు.అయితే పాఠశాల ఆవరణలో తగిన చర్యలు కనిపించకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల సమన్వయంతో పూర్తిస్థాయిలో అమలు చేసినప్పుడే పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతుందని, అందులో ప్రధానోపాధ్యాయుని పాత్ర అత్యంత కీలకమైందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్, కొన్ని మరుగుదొడ్లు తాళం వేసి మూసివేసి ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. చిన్నపాటి మరమ్మత్తులను పాఠశాల నిర్వహణ నిధి ద్వారా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. త్రాగునీటి సదుపాయాలు సక్రమంగా లేకపోవడంతో, వెంటనే పాఠశాలలో కొత్త బావి త్రవ్వించేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యాశాఖాధికారిణికి, గ్రామీణ జలవనరుల శాఖ ఇంజనీరుకు సూచనలు ఇచ్చారు. ఈ పాఠశాల పిఎంశ్రీ గా గుర్తింపు పొందినందున, అందుకోనున్న క్రీడా నిధులతో అన్ని ఆటల కోసం మైదానాలు, ప్రాంగణాలు ఏర్పాటుచేయాలని సూచించారు.అలాగే పాఠశాల ప్రాంగణం బయట నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రాన్ని పరిశీలించి, అది నేలమట్టానికి లోతుగా ఉండడం వల్ల వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉన్నందున, తగినంత ఎత్తు పెంచాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా కార్యాలయ ప్రణాళిక సమన్వయకర్త సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అరుణాచలం చేరిన సంగారెడ్డి అయ్యప్ప స్వాముల శబరిమల మహాపాదయాత్ర







సంగారెడ్డి, నోవోంబర్ 04, నివాస్ న్యూస్...అక్టోబర్ 6న సంగారెడ్డి నవరత్నాలయ దేవస్థానం నుండి సాహితీ రాము గురు స్వామి ఆధ్వర్యంలో తిరుపతి, కాణిపాకం, అరుణాచలం, శబరిమల వరకు మహా పాదయాత్ర గా బయలుదేరిన స్వాములు సోమవారం అరుణాచలం చేరుకున్నారు.మంగళవారం ఉదయం అరుణాచల గిరి ప్రదక్షిణ పూర్తి చేశారు. స్వామి దర్శనం పూర్తిచేసుకొని శబరి గిరి వైపు పయనమయ్యారు. శబరిమల వరకు పాదయాత్ర కొనసాగుతుందని సాహితీ రాము గురు స్వామి తెలిపారు.ఇప్పటి వరకు పాదయాత్ర 900 కిలోమీటర్లు పూర్తి చేసుకుందని తెలిపారు.యాత్ర అద్భుతంగా కొనసాగుతుందని స్వాములు ఉత్సాహంగా నడుస్తున్నారని సంగారెడ్డి గురు స్వాములు, మాత స్వాముల ఆశీస్సులు కావాలని రాము స్వామి తెలిపారు.

# ఎదులాపురం మున్సిపాలిటీలో గొల్లగూడెం గ్రామంలో సీసీ కెమెరాలు లేక వరంగల్ హైవే మెయిన్ రోడ్డు కావడం వల్ల ఎన్నో యాక్సిడెంట్లు అవుతున్నాయి





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఎదులాపురం మున్సిపాలిటీలో గొల్లగూడెం గ్రామంలో సీసీ కెమెరాలు లేక వరంగల్ హైవే మెయిన్ రోడ్డు కావడం వల్ల ఎన్నో యాక్సిడెంట్లు అవుతున్నాయి రాత్రి ఆటో బట్టు వీరయ్య ఉదయం ఐదింటికి రాడ్ బెండింగ్ పనికి పోతుండగా అదేవిధంగా గొల్లగూడెం స్కూల్ రోడ్డు లో ఆటో పక్కన ఆపి వర్కర్ల కోసం రోడ్డు ఆగితే లారీ కొట్టి వెళ్ళిపోయింది అదేవిధంగా సిసి లేకుండా పేద కుటుంబం ఈరోజు రోడ్డును పడ్డాయి అదే సీసీలు ఉంటే సామాన్యుడు న్యాయం జరిగేది అని గొల్లగూడెం ప్రజల అభిప్రాయం అభిప్రాయం. అదేవిధంగా ఎంతోమంది హైవే రోడ్డు కాటంవల్ల ఎన్నో యాక్సిడెంట్ అయితున్నాయి ఎన్నో కుటుంబాలు పడుతున్నాయి దయచేసి ఆఫీసర్లు పెట్టవాలని ప్రజలు కోరుకుంటున్నారు

# భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన మన్ కీ బాత్ కె.ఎన్. రాజశేఖర్



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

మహిళల క్రికెట్ వరల్డ్కప్ విజయంలో భారత జట్టు సాధించిన చారిత్రాత్మక విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రసిద్ధి పొందిన ప్రకృతి ప్రేమికుడు, సింగరేణియన్, ప్రకృతి హరిత దీక్షా వ్యవస్థాపక అధ్యక్షులు కె.ఎన్. రాజశేఖర్. ప్రతిరోజు ఒక మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా 1954వ రోజుగా పారిజాతం మొక్కను నాటి, భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యులందరికీ, అలాగే దేశ ప్రజలందరికీ అభినందనలు తెలిపారు."జై భారత్!" అంటూ మహిళా జట్టు విజయాన్ని ఆయన అభినందించారు

# యూరియా కొరత తెచ్చిన ఘర్షణ

ప్రత్తిపాడు : రైతులందరి అవసరాలకు సరిపడా యూరియా లేకపోవడంతో ఉన్న ఎరువునే తాము దక్కించుకోవాలనే రైతుల తపన ఘర్షణకు దారి తీయడంతోపాటు పంపిణీ నిలిచింది. నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండలం వింజనంపాడు సచివాలయంలో మంగళవారం జరిగిన ఘటనపై వివరాల ప్రకారం.. వట్టిచెరుకూరు మండలానికి 260 టన్నులు యూరియా మంజూరవగా ఇది అన్ని గ్రామాల్లోని రైతుసేవ కేంద్రాలకు 20 టన్నులు (400 బస్తాలు) చొప్పున సోమవారం వచ్చింది. ఈ క్రమంలో వింజనంపాడులో రైతులు ఎరువుల కోసం మంగళవారం రాగా పాస్ బుక్ల ఆధారంగా పంపిణీ చేసేందుకు రైతుల పేర్లను గ్రామ వ్యవసాయ సహాయ సంచాల కులు స్థానిక సచివాలయం వద్ద నమోదుకు సిద్ధమయ్యారు. ఎరువుల కోసం వంద మంది కిపైగా రైతులు రావడం, ఉన్న యూరియా అంతా అందరికీ సరిపోదనే చర్చ మొదలవ డంతో చిన్నచిన్నగా రైతుల్లో ఆందోళన మొద లైంది. దీంతో గతంలో తీసుకోని రైతులకు తొలి ప్రాధ్యామివ్వాలని, ఆ తర్వాత ఇతర రైతులకు ఇవ్వాలని కొందరు కోరారు. ఇందుకు ఇతర రైతులు అభ్యంతరం చెప్పారు. తమకూ ఎరువు కావాల్సిందేనని, లేకుంటే తమ పంటలేం గావాలని పట్టుబట్టారు. దీనిపై రైతుల మధ్య మాటామాటా పెరిగి వాగ్వాదానికి ఆపై పరస్పరం నెట్టుకోవడంతోపాటు ఘర్షణపడ్డారు. తోపులాట నేపథ్యంలో సచివాలయంలోని ఫర్నిచర్, వాటిపైన ఉన్న కంప్యూటర్, రెండు ప్రింటర్లు కింద పడ్డాయి.

# అమరావతి తుళ్లూరు డీఎస్పీ కార్యాలయం ప్రారంభించిన హోంమంత్రి అనిత.




**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 4**

రైతుల త్యాగంతోనే రాజధాని నిర్మాణం జరుగుతోంది.. కేంద్ర సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.. పోలీసుల ఆరోగ్యానికి, భద్రతకు ప్రాధాన్యత ఇస్తాం. ప్రతిపక్షాల ఆరోపణలను ధీటుగా ఎదుర్కొంటాం.. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం.. పోలీసులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందిస్తాం. 6,100 పోస్టులను భర్తీ చేస్తున్నాం హోంమంత్రి వంగలపూడి అనిత


# స్టూడెంట్స్ తో కాళ్లు నొక్కించుకున్న టీచర్.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 4**

పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయురాలు వారితో కాళ్లు పట్టించుకున్న ఘటన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో వెలుగు చూసింది. ఇక్కడి ఉపాధ్యాయురాలు సెల్ ఫోన్ లో మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకుంటున్న వీడియో ఆలస్యంగా బయటకు వచ్చింది. ఈ విషయంపై ఐటీడీఏ సీతంపేట పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మాట్లాడుతూ.. సంబంధిత ఉపాధ్యాయురాలికి ఇప్పటికే షోకాజ్ నోటీసు జారీ చేశామని, విచారణకు ఆదేశించామని చెప్పారు.

# మంత్రి అజారుద్దీన్ కు శాఖల కేటాయింపు


2. G.O.Ms.No.131, G.A. (Poll.B) Dept., Dated: 11.06.2025.
3. G.O.Ms.No.216, G.A (Poll.B) Dept., Dated: 31.10.2025.
4. From the Prl. Secy. to Governor, Raj Bhavan, Hyderabad, Lr.No.1115/T1/S/2025, Dated: 04.11.2025.

ORDER:

***

The following Notification shall be published in an extra-ordinary issue of the Telangana Gazette, dated the 4th November 2025.

NOTIFICATION

Under Clause (3) of Article 166 of the Constitution of India read with Sub-rule (1) of Rule-5 of the Telangana Government Business Rules and consequent to induction of Sri Mohammad Azharuddin into the Council of Ministers, the Governor of Telangana hereby allocates the following subjects to him with effect from the 4th November 2025.

| | |
|---|---|
| 1. | Public Enterprises (held by Hon'ble Chief Minister) |
| 2. | Minorities Welfare (held by Sri Adluri Laxman Kumar, Hon'ble Minister) |



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 4**

మైనార్టీ వెల్ఫేర్ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ కేటాయింపు.. ఇప్పటివరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో ఉన్న మైనార్టీ సంక్షేమ శాఖ.. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ అజారుద్దీన్ కు కేటాయింపు..

# బీఆర్ఎస్ సోషల్ మీడియాను కంట్రోల్ చేయండి లేకుంటే నాతో పాటు మీ మంత్రి పదవులు కూడా పోతాయి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 4**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక డూ ఆర్ డై.. దీని మీద మనందరి భవిష్యత్తు ఆధారపడి వుంది బీఆర్ఎస్ సోషల్ మీడియాకు మంత్రులు కౌంటర్లు ఇవ్వకపోతే ఎలా బీఆర్ఎస్ సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మంత్రులే స్వయంగా సోషల్ మీడియాను పర్యవేక్షించాలి సానుకూల ఫలితం రాకపోతే నాతో పాటు ప్రభుత్వానికి నష్టం జరుగుతుంది ఆదివారం మధ్యాహ్నం తన క్యాంప్ కార్యాలయంలో మంత్రులతో గంటన్నర పాటు జరిగిన లంచ్ ప్రోగ్రాంలో కీలక వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి..

# మహిళల వరల్డ్ కప్ జట్టుకు ఆతిథ్యం ఇవ్వనున్న వరల్డ్ మోదీ




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 4**

ప్రధాని నరేంద్ర మోదీ వరల్డ్ చాంపియన్ ఇండియా మహిళా క్రికెట్ టీమ్‌ను నేరుగా అభినందించనున్నారు. ఈ సందర్భంగా ఈనెల 5న ఢిల్లీలో విన్నింగ్ టీమ్‌కు ప్రధాని ఆతిథ్యం ఇవ్వనున్నారు. ఈ మేరకు సోమవారం పీఎంఓ నుంచి బీసీసీఐకి అధికారిక ఆహ్వానం అందింది. ప్రస్తుతం ముంబైలో ఉన్న ప్లేయర్లు మంగళవారం సాయంత్రానికి ఢిల్లీకి చేరుకుని ప్రధానిని కలిసిన తర్వాత తమ సొంత ప్రాంతాలకు బయలుదేరుతారు.

# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

సామర్లకోట : చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని డిఇఒ పి.రమేష్, డిసిఇబి సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక జడ్‌పిహెచ్ఎస్ బాలికల పాఠశాలను, మున్సిపల్ హైస్కూల్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు 8 నుంచి 9 గంటలకు, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకూ స్టడీ అవర్స్ నిర్వహించాలని, అలాగే 6 నుంచి 9వ తరగతిలో వెనకబడిన విద్యార్థులు గుర్తించి వారికి సాయంత్రం ఒక గంట అదనంగా స్టడీ అవర్స్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. ఈ పర్యటనలో ఎంఇఒ-2 పి.పుల్లయ్య, హెచ్‌ఎంలు విజయలక్ష్మి, తాండ్ర శ్యాంసుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు





**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 4**

తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు ఈ నెల 24వ తేదీ లోపు ఎన్నికల తేదీ ప్రకటించాలి రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 – ప్రకారం పంచాయతీల కాల పరిమితి ముగిసిన ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి తాము బీసీ రిజర్వేషన్ల పట్ల మాత్రమే అభ్యంతరం తెలిపాం, ఎన్నికల నిర్వహణకు ఎలాంటి అభ్యంతరం తెలుపలేదు బీసీ రిజర్వేషన్ గ్రామాలను పక్కనపెట్టి మిగతా గ్రామాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపిన ఎస్ఈసీ అలా విభజించి నిర్వహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేసిన హైకోర్టు ఈ నెల 24వ తేదీలోపు ఎన్నికల తేదీ ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ

# ఎంపీ ఏపీఎస్ రేగుల పాఠశాలను సందర్శించిన డీఈఓ బి.నాగలక్ష్మి



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లక్ష్మీదేవి పల్లి మండలం ఎంపీ యుపిఎస్ రేగళ్ల పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యా అధికారిణి నాగలక్ష్మి. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో గల పరిశుభ్రత, త్రాగునీరు, వాష్ రూమ్, మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. అనంతరం ప్రతి తరగతి గదిలో విద్యార్థులతో చాలాసేపు ముచ్చటించారు. విద్యార్థులకు వివిధ ప్రశ్నలు రీడింగ్ కార్యక్రమం పై అడిగారు. విద్యార్థుల సమాధానాలు విని సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా రన్నింగ్ వాటర్ లేదని తెలపడంతో.. ఏర్పాటు చేయాలని ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శిరీష, ఎంపీడీవో అంకుబాబు, పాఠశాల హెచ్ఎం మరియు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆన్లైన్ గేమ్స్ ఆడి అప్పుల పాలు.. కానిస్టేబుల్ ఆత్మహత్య!

సంగారెడ్డి జిల్లాలో కానిస్టేబుల్ ఆత్మహత్య..
రివాల్వర్‌తో కాల్చుకుని సూసైడ్ చేసుకున్న సందీప్..
మహబూబ్‌సాగర్ చెరువుకట్టపై సందీప్ ఆత్మహత్య..
ఏడాదిగా సంగారెడ్డి టౌన్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా సందీప్ విధులు




**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 4**

పోలీస్ కానిస్టేబుల్ గన్ తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డిలో జరిగింది. కల్హేరు చెందిన సందీప్ ఏడాదికాలంగా పట్టణ పి ఎస్ .లో పనిచేస్తున్నారు. ఈరోజు మహబూబ్సాగర్ చెరువు కట్టపై రివాల్వర్తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆయన ఆన్లైన్ గేమ్స్ డబ్బులు పోగొట్టుకున్నారని, సహోద్యోగుల వద్ద అప్పులు చేశారని సమాచారం. డబ్బులు తిరిగివ్వాలని ఒత్తిడి చేయడంతో సూసైడ్ చేసుకున్నట్లు తెలుస్తోంది

# భద్రాద్రి బ్లడ్ సెంటర్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




**భద్రాచలం నివాస్ న్యూస్ నవంబర్ 4**

భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో, ఓంకార్ ప్లాజా 3rd ఫ్లోర్ నందు "భద్రాద్రి బ్లడ్ సెంటర్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే గారి చేతుల మీదగా రిబ్బన్ కటింగ్ చేసి భద్రాద్రి బ్లడ్ సెంటర్ ను ప్రారంభించారు. మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం కావడంతో చికిత్స నిమిత్తం వచ్చే ప్రజలకు రక్తం అందుబాటులో ఉండడం కొరకు ఏర్పాటు చేసిన భద్రాద్రి బ్లడ్ సెంటర్ నిర్వాహక్కులను అభినందించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఇట్లు ప్రోగ్రామ్ ఇన్చార్జి MD నవాబ్

# మాజీ సీఎం జగన్ కు తప్పిన ప్రమాదం!

**కృష్ణాజిల్లా నివాస్ న్యూస్**





నవంబర్04మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మంగళవారం కృష్ణా జిల్లాలో పర్యటించారు. ఇటీవల మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి.. రైతులను పరామర్శిస్తున్నా రు. అయితే, జగన్ పర్యటనలో భాగంగా ఆయన కాన్వాయ్ కీ స్వల్ప ప్రమాదం చోటు చేసుకుంది. ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద జగన్ కాన్వాయ్‌లోని వాహనాలు ఒకదానికొకటి ఢీకున్నాయి. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. జగన్ కాన్వాయ్‌లోని వాహనాలు ఢీకొనడంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది ఇదిలాఉంటే.. దారిపొడవు నా జగన్‌కు వైసీపీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలుకుతున్నారు.కృష్ణా జిల్లాలో పర్యటనలో భాగంగా.. విజయవాడ తూర్పు నియోజకవర్గం పడమట సెంటర్‌కి చేరుకున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

# రూ.5,817 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు ఇప్పటికీ రాలేదు ఆర్బీఐ

న్యూ ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 4 భారత్లో రూ.2,000 కరెన్సీ నోట్ల వాడకాన్ని ఆర్బీఐ రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే అయితే, అక్టోబర్ 31 నాటికి ఇంకా రూ.5,817 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు చలామణిలో ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ ) ఓ ప్రకటన విడుదల చేసింది. ఇప్పటివరకు 98.37 శాతం నోట్లు తిరిగి వచ్చాయన్నారు. ఈ నోట్లను దేశంలోని 19 ఆర్బీఐ కార్యాలయాల్లో లేదా ఇండియా పోస్ట్ ద్వారా మార్చుకోవచ్చని తెలిపింది.




# బ్రతికుండగానే మార్చురీలో పెట్టిన ఘటనలో బాధితుడు మృతి



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 4**

మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రి సిబ్బంది నిర్వాకం వల్ల బాధితుడు రాజు మృతి నాలుగు రోజుల క్రితం రాజు ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రికి వెళ్లగా, తనతో అటెండ్ ఎవరూ లేరని, చేర్చుకునేందుకు నిరాకరించిన సిబ్బంది దీంతో ఆసుపత్రి ఆవరణలో పడుకున్న రాజు చనిపోయాడని మార్చురీలో బంధించిన వైద్య సిబ్బంది ఉదయం స్వీపర్ గమనించి సమాచారం ఇవ్వగా, రాజుకు చికిత్స అందించిన డాక్టర్లు రెండు రోజులు చికిత్స పొంది, ఆదివారం అర్ధరాత్రి మృతి చెందిన రాజు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్లే రాజు చనిపోయడని తీవ్ర విమర్శలు ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు వేసిన అధికారులు

# బస్సులు ఆపాలని విద్యార్థుల నిరసన

జగ్గంపేట : **నివాస్ న్యూస్ ప్రతినిధి** మండలంలోని కాట్రావులపల్లి, తిమ్మాపురం జంక్షన్ వద్ద కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. కాట్రావులపల్లి, తిమ్మాపురం గ్రామాలకు చెందిన విద్యార్థులు జగ్గంపేట, పెద్దాపురంలోని కళాశాలకు వెళ్తారు. తిమ్మాపురం జంక్షన్‌లో ఆర్‌టిసి బస్సు లను ఆపకపోవడంతో విసుగెత్తిన విద్యార్థులు రోడ్డుకి అడ్డంగా నిలుచుని నిరసన వ్యక్తం చేశారు. దీంతో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్ఐ రఘునాథ రావు సంఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించడం సరికాదని విద్యార్థులకు సూచించారు. దీంతో విద్యార్థులు తమకు బస్సు పాసులు ఉన్నప్పటికీ బస్సులు ఆపకపోవడంతో కళాశాలకు సమయానికి చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలకు డబ్బులు చెల్లించి వెళ్తున్నామన్నారు. ఆర్‌టిసికి డబ్బులు కట్టి పాసులు తీసుకున్న ఉపయోగం లేదన్నారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్తామని సిఐ హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆమె వేసిన బాటే...

అప్పట్లో మహిళా క్రికెట్ ను పట్టించుకునే నాధుడే లేడు..
ప్రభుత్వం, స్పాన్సర్ల నుంచి ఎలాంటి ప్రోత్సాహం, ఆదరణ ఉండేది కాదు..
మహిళా క్రికెట్ కు ఇప్పుడు ఇంతటి క్రేజీ రావడానికి కారణం ఆమె వేసిన బాటే






హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 4

18 యేళ్లు మిథాలీ రాజ్ ఉమెన్ క్రికెట్ జట్టుకు సారథి... బోలెడంత వివక్షను ఫేస్ చేసింది... అప్పట్లో ఈ జట్టును పట్టించుకున్న నాధుడే లేడు... ఈరోజు మహిళ క్రికెట్ కి ఇంత క్రేజ్ ఉండడానికి కారణం.. ఒకప్పుడు తను వేసిన బాటే.. ప్రభుత్వం నుంచి, స్పాన్సర్స్ నుంచి ఎలాంటి ప్రోత్సాహకాలు లేని రోజుల్లో నుంచి.. ఈరోజు స్టేడియాలు నిండి, రాత్రుళ్లు మేల్కొని మరీ మ్యాచ్ లు చూసే రోజులకు వచ్చింది భారత మహిళా క్రికెట్.. నిన్న వరల్డ్ కప్ అందుకున్న చాలామంది అమ్మాయిలు.. మిథాలీని స్ఫూర్తిగా తీసుకొని క్రికెట్ లో అడుగు పెట్టిన వాళ్ళే. 2005, 2017 వరల్డ్ కప్ దక్కినట్టే దక్కి చేజిక్కలేదు... ఆమె కలను ఇప్పుడు ఆమె జూనియర్స్ సాకారం చేశారు... ఆ కప్పు తెచ్చి ఆమె చేతుల్లో పెట్టి ఆమె సీనియారిటీకి గౌరవం ప్రకటించారు... ఆమె అపురూపంగా దాన్ని పొదివి పట్టుకుని ఉద్వేగంతో కన్నీటి పర్యంతమైంది...

# ధాభాలో ఆహారాన్ని తింటున్నారా? తస్మాత్ జాగ్రత్త!

## నందిగామ సమీపంలోని ఒరిస్సా ధాభా పై సంచలన ఆరోపణలు

ఏపీ నందిగామ నివాస్ న్యూస్

నవంబర్ 4నందిగామ నుండి అంబారుపేట వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఒరిస్సా ధభా" హెూటల్‌లో ఆహార భద్రతపై భయంకరమైన నిర్లక్ష్యం చోటుచేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వచ్చింది. ప్రజలకు ఆహారం సరఫరా చేసే కిచెన్‌లో ఈగలు, బొద్దింకలు, చెత్తతో నిండిన పరిసరాలు, ఫ్రిజ్‌లో రెండు మూడు రోజులు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు వాడుతున్నట్లు స్థానికులు వెల్లడించారు. వంటమాస్టర్లు, సప్లయర్లు కూడా పరిశుభ్రతకు సంబంధించిన నియమాలను పాటించకుండానే రోజువారీ వంటకాలు సిద్ధం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ చట్టం 2006 (Food Safety and Standards Act, 2006) ప్రకారం తీవ్రమైన నిబంధనల ఉల్లంఘన: ఆహార భద్రత చట్టం, 2006





ప్రకారం, రెస్టారెంట్లు, హెూటల్స్, ధాభాలు వంటి ప్రతి ఆహార సంస్థ "Food Business Operator (FBO)" లైసెన్స్ తప్పనిసరిగా పొందాలి.

# ప్రతిపక్షం కోసం జగన్ ఉపయోగం లేని పోరాటం.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

నవంబర్ 4 వైసీపీకి ప్రతిపక్ష హెూదా కావాల్సిందేనని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మొండిపట్టు పట్టిన సంగతి తెలిసిందే. రాజ్యాంగబద్ధంగా రాని ప్రజలు ఇవ్వని హెూదా కోసం జగన్ ఉపయోగం లేని పోరాటం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిపక్ష హెూదా అవసరం లేదని ఎంతమంది చెబుతున్నా జగన్ మాత్రం వినడం లేదు. తనకు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వలేదు కాబట్టి తాను అసెంబ్లీకి రావడం లేదని జగన్ అంటున్నారు. కానీ, 151 నుంచి 11 సీట్లకు పార్టీ పరపతి పడిపోయిన అవమానభారంతోనే జగన్ శాసన సభలో అడుగుపెట్టేందుకు ఇష్టపడడం లేదన్నది మరో వాదన.తన హయాంలో 151 మంది బలం చూసుకొని శాసన సభలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు మొదలు అచ్చెన్నాయుడు వరకు అందరినీ అవమానించి ఆనందించిన జగన్ అదే ట్రీట్మెంట్ తనకు జరగడం ఖాయమని భావించి సభకు వచ్చే సాహసం చేయడం లేదనన్నది టీడీపీ నేతల వాదన. ఈ క్రమంలోనే జగన్ ప్రతిపక్ష హెూదా అంశంపై మాజీ ఎంపీ, సీనియర్ పొలిటిషియన్, రాజకీయ విశ్లేషకుడు ఉండవల్లి అరుణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీకి వెళతాను అంటోన్న జగన్ ను





ఉండవల్లి తప్పుబట్టారు. ప్రతిపక్ష హెూదా లేకపోతే అసెంబ్లీకి వెళ్లకపోవడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. అసలెక్కడయినా విన్నామా ఇది అంటూ విస్మయం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి వెళ్లకుంటే ఎమ్మెల్యేగా ఎందుకు గెలిచినట్లు అని ప్రశ్నించారు. ఒకవేళ అధికార పక్ష సభ్యుల తీరు నచ్చకుంటే అలగడం, సభ నుంచి వాకౌట్ చేయడం వంటివి సాధారణమని, కానీ, ఇలా సభకే హాజరు కాకుండా ఉండడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష హెూదా లేకపోతే ఏంటని, అసలు హెూదా వల్ల ఏమీ జరగదని అన్నారు. అపోజిషన్ లీడర్ కు ఒక పీఏ, ఒక ఆఫీసు, కేబినెట్ హెూదా ఇస్తారని..అంతకుమించి పెద్దగా ఏమీ ఒరగదని తేల్చేశారు. మినిస్టర్లు పిలిస్తేనే కలెక్టర్లు రాని పరిస్థితులున్నాయని, అటువంటిది ప్రతిపక్ష నేత పిలిస్తే వస్తారా అని కుండబద్దలు కొట్టారు ఉండవల్లి. మరి, ఎల్లపుడూ తన మేలు కోరే ఉండవల్లి ఉచిత సలహాను జగన్ పాటిస్తారా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. తన తండ్రి వైఎస్ నమ్మిన నేత అయిన ఉండవల్లి మాట విని జగన్ శాసన సభ సమావేశాలకు హాజరవుతారా లేక ఎప్పటి లాగే సస్పెన్షన్ వేటు తప్పించుకునేందుకు 6 నెలలకొకసారి హాజరై మెరుపుతీగలా మాయమవుతారా అన్నది తేలాల్సి ఉంది.

# తిరుమల శ్రీవారికి వెండి గంగాళం విరాళం.



తిరుమల నివాస్ న్యూస్ నవంబర్ 4

రూ.30 లక్షల విలువైన 22 కేజీల వెండి గంగాళం. అభిషేకంలో వినియోగానికి గంగాళం అందించిన హైదరాబాద్ వాసి జక్కారెడ్డి శ్రీనివాసరెడ్డి. ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ అధికారులకు గంగాళం అప్పగించిన దాత.

# తెలంగాణలో రెండో రోజు ప్రైవేట్ కాలేజీల బంద్




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 4

ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ తెలంగాణలో దాదాపు 2 వేలకు పైగా కాలేజీల బంద్ అంబేద్కర్, ఇందిరాగాంధీ విగ్రహాల దగ్గర. వినతిపత్రాలు ఇచ్చి నిరసన తెలియజేయాలని నిర్ణయం విద్యామండలి ముట్టడికి బీసీ విద్యార్థి సంఘాల పిలుపు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ పార్టీ భారీగా డ్రగ్స్ స్వాధీనం




హైదరాబాద్, నివాస్ న్యూస్ నవంబర్ 4

సైబరాబాద్‌లో డ్రగ్స్ పార్టీని ఎస్వోటీ పోలీసులు భగ్నం చేశారు. గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో ఎస్ఎం లగ్జరి గెస్ట్ రూమ్, కో లివింగ్ గెస్ట్ రూమ్‌లో జరుగుతున్న డ్రగ్ పార్టీపై పోలీసులు దాడి చేశారు. డ్రగ్స్ పార్టీ చేసుకుంటున్న 12 మందిని ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేవారు. హైదరాబాద్ యువకులకు కర్ణాటక నుంచి డ్రగ్స్ తెచ్చి అమ్ముతున్న స్మగ్లర్‌ను అరెస్ట్ చేశారు. డ్రగ్స్ సప్లై చేస్తున్న గుత్తా తేజ కృష్ణతో పాటు నైజీరియన్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ పార్టీలో ఎండీఎంఏతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆరుగురు డ్రగ్స్ పెడ్లర్స్‌తో పాటు ఆరుగురు కన్స్యూమర్స్‌ను ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. గుత్తా తేజ కృష్ణ ,సాజీర్, వెన్నెల రవి కిరణ్, మన్నే ప్రశాంత్, పి హర్షవర్ధన్ రెడ్డి అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. అలాగే పకనాటి లోకేష్ రెడ్డి, పృథ్వి విష్ణువర్ధన్, కార్ల పొడి వెస్లీ సుజిత్, గుండబోయిన నాగార్జున అరెస్ట్ అయ్యారు. మేకల గౌతం, గుంటక సతీష్ రెడ్డిలను ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులలో ఐటీ ఉద్యోగులు, ఆర్కిటెక్టులు, డ్రైవర్లు, డీజే ప్లేయర్లు, ఫొటోగ్రాఫర్లు ఉన్నారు. పట్టుబడిన వారి నుంచి 6 లక్షల 51 వేల విలువ చేసే ఎండీఎంఏ డ్రగ్ 31.2 గ్రాములు, 3 గ్రాముల గంజాయితో పాటు మొబైల్ ఫోన్లు, 2 బైకులు, డాంగిల్స్, జీపీఎస్ కార్డు రీడర్ స్వాధీనం చేసుకున్నారు.

# నేడు కృష్ణా జిల్లాలో వైఎస్ జగన్ పర్యటన.



కృష్ణాజిల్లానివాస్ న్యూస్ నవంబర్ 4

మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులను పరామర్శించనున్న వైఎస్ జగన్ పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లో పర్యటించనున్న జగన్ మోహన్ రెడ్డి

## ఉత్సాహంగా చెకుముకి సైన్సు పోటీలు

జిల్లాలోని పలు మండలాల్లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు జరిగాయి. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సామంగా పాల్గొన్నారు. గొల్లప్రోలు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జెవివి ఆధ్వర్యంలో జరిగాయి. మండల వ్యాప్తంగా 15 జూనియర్స్, సీనియర్స్ జట్లు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుంచి 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని ఎంఇఒలు వెన్న శ్రీనివాస్, బి.వెంకటశివప్రసాద్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ నీతిపూడి సెలట్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందిం చుకోవాలన్నారు. జెవివి జిల్లా గౌరవ అధ్యక్షులు వి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విజ్ఞానాన్ని శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకు చెకుముకి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నిలిచిన ఫ్లైఓవర్ నిర్మాణం వేగవంతమవ్వాలి

ఆలమూరు : (కోనసీమ) : 216 ఏ జాతీయ రహదారిపై ఎన్నో ఏళ్ల నుంచి నత్తనడకన సాగుతున్న మండలంలోని జొన్నాడ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్డీవో పి.శ్రీకర్ గుత్తేదారులకు ఆదేశించారు. ఈ మేరకు ఫ్లైఓవర్ నిర్మాణం వద్ద మంగళవారం ఆయన స్థానిక అధికారులు, గుత్తేదారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జాప్యం వల్ల వాహనదారులు పడరానిపాట్లు పడుతుండగా, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ లు ఎన్నిసార్లు జిల్లా స్థాయిలో సమీక్ష జరిగినప్పటికీ ఫలితం లేకపోయింది. చివరికి ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లిన మాట విధితమే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి లీగల్ సమస్య లేకుండా మళ్లీ టెండర్లు పిలచి నూతన కాంట్రాక్ట్ సంస్థ కు అప్పగించడానికి నేషనల్ హైవే అధారిటీ అధికారులు చర్యలు చేపట్టి పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. పాత కాంట్రాక్టర్ ద్వారా ఈ ఫ్లై ఓవర్ ఫిల్లర్స్ ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. నూతన టెండర్ల విధానం ద్వారా పనులు వేగవంతంగా జరగడానికి అధికార యంత్రాంగం చర్యలలో భాగంగా గుత్తేదారులకు ఆర్డీవో శ్రీకర్ ఆదేశాలు ఇచ్చారు.

# ఉచిత ఉసిరి చెట్ల మొక్కలు పంపిణీ కార్యక్రమం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 4

కార్తీక రెండవ సోమవారం స్థానిక శ్రీనివాస్ నగర్ శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో హనుమంతు దాత సహాయ సహకారాలతో 600 ఉసిరి మొక్కల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగింది. ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ అనంతపూర్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీవారి సేవకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంతోమంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఉసిరి మొక్కలు తీసుకువెళ్లారు ప్రతి ఒక్కరికి అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ మహా శంకరుని ప్రార్థిస్తూ శ్రీవారి సేవకులు ఉత్సాహంగా ఈ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు ప్రసాద్, అనిల్, ముఖేష్, శివ , సురేష్ ,ప్రకాష్, శ్రీనివాస్ రావు, సుంకిరెడ్డి, నాగరాజు, రాజేష్ వీరితోపాటు సనాతధ ధర్మం కమిటీ సభ్యులు మహేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.శ్రీవారి సేవలో ఆళ్లగడ్డ రాము ఆలయ ధర్మకర్త శ్రీ సీతారామాంజనేదేవస్థానం శ్రీనివాస్ నగర్ అనంతపూర్ సెల్ 9849413713